జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 18, మే 2025
www.prajajyothinews.com



## కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే
# మిల్లులకు తరలించాలి



వలిగొండ మే 17(ప్రజాజ్యోతి న్యూస్) ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మండలం లో ప్రొద్దుటూరు, ఏదుళ్లగూడెం లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు





## రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో..
# డీలర్ల పాత్ర ముఖ్యమైనది

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ మే 17(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఈనెల 22 నుండి 29 వరకు రెండు పూటలు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దత్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుండి 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షల టైం టేబుల్ వివరాలను ఆయన తెలియచేస్తూ 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్ ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ టు, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ టు, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బాటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని,పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని ,27న కెమిస్ట్రీ పేపర్ 1 ,కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్ ,జాగ్రఫీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు

## ఈనెల 22 నుండి 29 వరకు
# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు



**ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షల నిర్వహణ**

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దత్రు నాయక్ వెల్లడి**

## రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస
# ప్రజా సమస్యలపై లేదు

**- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

చౌటుప్పల్ మే 17 ( ప్రజా జ్యోతి ) ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస ప్రజా సమస్యలపై లేదే అని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. శనివారం చౌటుప్పల్ లోని వ్యవసాయ మార్కెట్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను పరి



# రేషన్ కార్డు వద్దని రాసి ఇవ్వండి..!?

- కొత్త రేషన్ కార్డులు అడగోద్దు అంటున్న తహసిల్దార్
- రేషన్ కార్డుకు దరఖాస్తు పెట్టుకోమంటున్న ప్రభుత్వం
- కొత్త కార్డులు ఇవ్వలేమంటున్న అధికారులు
- మళ్లీ పాత కార్డులలోనే పేర్లు జమ చేస్తున్న వైనం
- ఒకే కార్డులో పదిమందికి పైగా ఉన్నారు
- రేషన్ కార్డుల సంఖ్యను తగ్గించే ప్రయత్నంలో అధికారులు
- ప్రభుత్వ ద్వంద వైఖరినీ విమర్శిస్తున్న ప్రజలు



## శ్రీ కనకదుర్గ ఉత్సవానికి మున్నూరు కాపు సంఘం విరాళం అందజేత

### - దేవాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కు విరాళం అందజేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు



**ఆలేరు, మే 17( ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలో జూన్ 4, 5, 6 తేదీల్లో జరగనున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి వార్షికోత్సవానికి పట్టణానికి చెందిన మున్నూరు కాపు సంఘం నాయకులు తమ వంతుగా విరాళం అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవ ఖర్చుల కోసం ఆలయ కమిటీ మరియు వివిధ కుల సంఘాలు ఆర్థిక సహాయం కోరాయి. ఈ ఆహ్వానానికి స్పందించిన ఆలేరు మున్నూరు కాపు సంఘం తరపున శుక్రవారం రోజు ఆలయ ప్రాంగణంలో, రూ. 21,116 రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్‌కు, కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు పోరెడ్డి శ్రీనివాస్, ఎలుగల అంజయ్య, పగడాల రాంబాబు, పత్తి రాములు, చిరిగే శ్రీనివాస్, యేలుగల కుమారస్వామి, పంతం కృష్ణ, ఎలుగల పాపయ్య, తోట నారాయణ, వెలుగల మహేందర్, ఎలగల వెంకటేష్, మన్నే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని కలెక్టర్ కు ఫిర్యాదు



**నాంపల్లి, మే,17(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అనేక అవకతవకలకు పాల్పడుతూ రైతులను మోసం చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ముమ్మడి కృష్ణారెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలిసి రైతులకు న్యాయం చేయాలంటూ విన్నపం చేశారు. నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ పై ఫిర్యాదు చేసినట్లు ఆయన చరవాణి ద్వారా మీడియాకు తెలిపారు. 2023 సంవత్సరంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అనేక అవకతవకలు జరిగినట్లు అధికారులకు ఫిర్యాదు అందడంతో విచారణ జరిపి సుమారు రూ. 30లక్షల పైన అవినీతికి పాల్పడినట్లు నివేదిక సమర్పించారు. నేటికీ అవి రైతులకు న్యాయం చేయలేదని అనేకమార్లు రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. శనివారం నాంపల్లి వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మళ్లీ అవకతవకలకు తెరలేపి రైతులను ఇబ్బంది పెడుతూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ మిల్లర్లతో కుమ్మక్కై రైతులు మోసం చేస్తున్నారంటూ తెలిపారు. తక్షణమే విచారణ జరిపి రైతుల న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మడి కృష్ణారెడ్డి మీడియా ముఖంగా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

**పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి వివరణ**

తనపై కలెక్టర్ కి పిర్యాదు చేసిన కృష్ణారెడ్డి ఒక దొంగ అని,తన దగ్గర రూ. 3లక్షలు అప్పుగా తీసుకొని, తిరిగి ఇమ్మని అడిగితే ఇవ్వకుండా కృష్ణారెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులో కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రంలో అక్రమాలు జరగలేదని, విచారణ చేపట్టొచ్చని తెలిపారు. బహిరంగంగా ఎవరు అవినీతికి పాల్పడుతున్నారు. చర్చకు సిద్ధమని ఇరువురు సై అంటున్నారు.

## గద్దర్ ఫిలిం అవార్డు జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి మధు



**మిర్యాలగూడ,మే17,( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ (పూర్వం నంది) ఫిలిం అవార్డ్స్- 2025 కమిటీలో జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి సీనియర్ జర్నలిస్టు వాకిటి మధును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా పని చేసి రిటైర్డు అయిన ఆయన రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా కూడ ఉన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో 1979వరకు ఈనాడు దినపత్రిక లో విలేకరిగా పని చేసి హైదరాబాద్ ఎడిషన్ లో రిపోర్టర్, సబ్ ఎడిటర్ గా పనిచేశారు. ఆపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా చేరారు. ఉద్యోగ విరమణ అనంతరం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు. అవార్డు జ్యూరీ సభ్యులుగా మధు ఎంపిక పట్ల సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, రంగా శ్రీనివాస్,అస్లాం, జంగా లక్ష్మణ్, మంద సైదులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఈనెల 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

### ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షల నిర్వహణ

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ వెల్లడి



**నల్గొండ మే 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఈనెల 22 నుండి 29 వరకు రెండు పూటలు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుండి 12 వం-కు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షల టైం టేబుల్ వివరాలను ఆయన తెలియచేస్తూ 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్ ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ టు, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ టు, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బాటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని,పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని ,27న కెమిస్ట్రీ పేపర్ 1 ,కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్ ,జాగ్రఫీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులు సకాలం లో పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షలకు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ జూన్ 9న, అలాగే 10వ తేదీ రెండు రోజులు ఉంటుందని చెప్పారు. ఎన్విరాన్మెంటల్ ఎగ్జామినేషన్ జూన్ 11న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ,ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ జూన్ 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

### రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో..

# డీలర్ల పాత్ర ముఖ్యమైనది

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ మే 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్లు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ విత్తనం విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని పారదర్శకత పాటించాలని, ఒకవేళ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాల విషయంలో డీలర్ల పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. డీలర్లు రైతులకు ఇచ్చే విత్తనాలను అవసరమైతే కంప సాగర్ లాంటి వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో తనిఖీ చేయించుకోవాలని, వాటి నాణ్యతను పరీక్షలు చేయించుకోవాలన్నారు రైతులు కూడా వారు పొందిన విత్తనాలను పరీక్షించుకోవాలన్నారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా షాపు ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకు విత్తనాలను అమ్మే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ఖచ్చితంగా ఎంఆర్పి ధరకే విత్తనాలను అమ్మాలని చెప్పారు. అలాగే నకిలీ విత్తనాలను, ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని, రైతులకు విత్తనాలను అందించడంలో ఒక డీలర్ గా కాకుండా, సాటి మనిషిగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సహకారంతో ఈ-పాస్ యంత్రాలు అందజేస్తున్నందున కోర మండల్ కంపెనీ టెక్నికల్ స్టాఫ్ ను పెంచాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే సమస్యను అధిగమించే విధంగా కృషి చేయాలని తెలిపారు. విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించడం వల్ల శాస్త్రీయ పద్ధతిలో, పారదర్శకంగా రైతులు విత్తనాలు పొందేందుకు అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. విత్తనాలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆమె వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ రబీ సీజన్లో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని పండించిన రెండవ జిల్లాగా నల్గొండ నిలిచిందని, వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతోనే ఇది సాధ్యమైందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఈ రబి సీజన్లో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 5 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ వచ్చే వానకాలం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయడం జరిగిందని, 5 లక్షల ఎకరాలలో వరి ,5 లక్షల 40 వేల ఎకరాలలో పత్తి, పండించే అవకాశాలు ఉన్నాయని, అయితే వరితోపాటు, ఇతర పంటలను సాగు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ప్రత్యేకించి 20 వేల ఎకరాలలో కంది సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని డీలర్లు సరైన విత్తనాలను, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని కోరారు. ఈ సీజన్ నుండి ఎరువులన్నింటిని ఈ పాస్ యంత్రం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, కోరమండల్ ఫర్టిలైజర్ సహకారంతో జిల్లాలోని 973 మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను అందజేయనున్నామని తెలిపారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సిజిఎం వెంకటేశ్వర్లు, విత్తన డీలర్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, రామ్మూర్తి,రవి, రాజేందర్,హర్ష, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంద మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేశారు.

## రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట ఎరువులు, జీలుగ, జనుము విత్తనాలు

### - ఆలేరు మండల వ్యవసాయ అధికారుల ప్రకటన

**ఆలేరు, మే 17(ప్రజాజ్యోతి):** ఆలేరు మండలానికి చెందిన రైతులకు పచ్చిరొట్ట ఎరువులుగా ఉపయోగపడే జీలుగ, జనుము విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (కో ఆపరేటివ్ బ్యాంకు), ఆలేరు ద్వారా అందుబాటులోకి వచ్చాయని ఆలేరు మండల వ్యవసాయ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విత్తనాలు 50 శాతం రాయితీపై రైతులకు లభించనున్నాయి. మొదటి విడతగా రెండు వందల జీలుగ సంచులు, ఐరవై ఐదు జనుము సంచులు అందుబాటులోకి వచ్చినట్టు తెలిపారు. మే 19 సోమవారం నుంచి వీటిని రైతులకు పంపిణీ చేయనున్నట్టు మండల వ్యవసాయాధికారి తెలిపారు. జీలుగ (30 కిలోల సంచి): మొత్తం ధర రూ. 4,275. అందులో సబ్సిడీ రూ. 2,137. 50, రైతు చెల్లించవలసిన మొత్తం రూ. 2,137. 50లని, జనుము (40 కిలోల సంచి) మొత్తం ధర రూ. 5,020. అందులో సబ్సిడీ రూ. 2,510, రైతు చెల్లించవలసిన మొత్తం రూ. 2,510. విత్తనాలు పొందడానికి రైతులు తమ ఆధార్ కార్డు మరియు భూమి పాసు పుస్తకాల జీరాక్స్ తీసుకొని కోఆపరేటివ్ బ్యాంక్ కార్యాలయానికి హాజరుకావలసి ఉంటుందని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి విజ్ఞప్తి చేశారు.



## కుల వివక్షకు బలైన మల్లీశ్వరి కుటుంబానికి

# న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం...!

**- నిందితులను అరెస్ట్ చేయాలి, ప్రభుత్వం పరిహారం అందించాలి**

**- దళిత సంఘాల నాయకుల డిమాండ్**




**మిర్యాలగూడ, మే 17, (ప్రజాజ్యోతి ):** కుల వివక్షకు బలైపోయిన త్రిపురారం మండలం బొకముంతలపాడు గ్రామానికి చెందిన ధర్మారపు మల్లేశ్వరి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు పలు దళిత సంఘాల నాయకులు. శనివారం పట్టణంలోని స్థానిక జ్యోతిబాపూలే భవన్లో సామాజికవేత్త డాక్టర్ జాడీ రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లీశ్వరి కేసులో ఉన్న నిందితులు నారెడ్డి ధనపాల్ రెడ్డి, ఎడవెల్లి నరేందర్ రెడ్డి,కుక్కల మనీషా, పొనసాని కావ్య లను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. మల్లీశ్వరి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా, మూడు ఎకరాల భూమి, ఇల్లు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాధిత కుటుంబాన్ని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు పరామర్శించి కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ నాయకులు వస్కుల మట్టయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య, డి. ఎస్. పి నాయకులు తలారి రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు మచ్చ ఏడుకొండలు, కెవిపిఎస్ నాయకులు పరుశురాములు, బీఎస్పీ నాయకులు పుట్టల దినేష్, తరి ఎల్లయ్య, కోడి రెక్కమల్లయ్య, పోతుగంటి కాశి, బొప్పని నాగేష్, ఎస్కేగాలీబ్, జిల్లా రమేష్, ధర్మారపు శివకుమార్, పుట్టల నరేష్ కూరపాటి కోటేష్, దుబాస్ కొండలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలి



**వలిగొండ మే 17(ప్రజాజ్యోతి న్యూస్)** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మండలంలో ప్రొద్దుటూరు, ఏదుళ్లగూడెం లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నాతాళ్లగూడెంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో నిల్వ ఉంచట్టానికి వీలులేదని వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడుతూ ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా రాశులపై టార్పాలిన్స్ ఏర్పాటు చేఅనుకోవాలని, ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని వారికి సూచించారు . రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సదరు రైతు వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం వహించొద్దని అన్నారు. ధాన్యం ఎగుమతి అయినా వెంటనే ట్రక్ షీట్ కట్ చేసీ రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వెంట రెవెన్యూ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమాలపై ఫిర్యాదు చేసినందుకు చంపేస్తామంటున్నారు...!

**పోలీసులను ఆశ్రయించిన బాధితుడు**



**దామరచర్ల,మే 17, (ప్రజాజ్యోతి ):** యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపడతామంటూ కాంట్రాక్టర్ అవతారమెత్తిన మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు అక్రమాలకు పాల్పడ్డారని,కోట్ల రూపాయలు నొక్కేశారని, వాటిపై అధికారులకు ఫిర్యాదు చేసినందుకు నన్ను చంపేస్తామంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారని, రక్షణ కల్పించాలంటూ మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు రూపావత్ శివ శనివారం వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇల్లు, భూములు కోల్పోయిన 180మంది నిర్వాసిత రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద శాంతినగర్ సమీపంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. వాటి నిర్మాణం జరుపుతానంటూ కపూర తండాకు చెందిన మాజీ సర్పంచ్ భర్త రూపావత్ ఈశ్వర్, అతని కుమారుడు విజయ్ లు కాంట్రాక్టర్లుగా మారి లబ్ధిదారుల నుండి 5400 రూపాయల చొప్పున 180మంది నుండి వసూలు చేశారని, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లులతో పాటు వాటిని చెల్లిస్తామంటూ బాండ్ పేపర్లు కూడా రాసిచ్చారని అన్నాడు. ఇంటి నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడిచినా పూర్తిస్థాయి ఐదు లక్షల బిల్లులు చెల్లించకపోగా, జీఎస్టీ కట్ అయింది అంటూ ఒక్కో లబ్ధిదారు నుండి లక్ష నుండి లక్ష ఇరవై ఐదు వేలు నొక్కేశాడని ఆరోపించాడు. ఇలా 180 మంది లబ్ధిదారుల నుండి కోట్ల రూపాయలు అక్రమంగా వెనకేసుకున్నాడని, ఈ విషయంపై గ్రామస్తులతో కలిసి అనేక పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, నాయకుల అండదండలతో అక్రమాలు బయటికి రాకుండా చేస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల కలెక్టర్,సబ్ కలెక్టర్ లకు తిరిగి ఫిర్యాదు చేయడంతో తనను బెదిరించడంతోపాటు, నైటు ఇంటికి వచ్చే టైం లారీ తో గుద్దించి చంపేస్తామంటూ తీవ్రంగా హెచ్చరిస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడి ఊర్లోకి వెళ్లాలంటేనే భయంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు వారి నుండి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

### ఆలేరు సీఐ కొండల రావుకు ఫ్రెండ్స్ క్లబ్ తరపున మర్యాదపూర్వక సత్కారం




**సీఐ కొండలరావును శాలువాతో సత్కరిస్తున్న పూల నాగయ్య**

**ఆలేరు, మే 17(ప్రజాజ్యోతి):**ఆలేరు పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) శ్కొండల రావు ను ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు పక్షాన క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య ఆధ్వర్యంలో సీఐ కొండలరావుకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యవర్గ సభ్యులు పూల సూర్య కుమార్, చంద్రకుమార్, యాట సందీప్, వట్టపు మాధవ్, బోడ సందీప్ తదితరులు పాల్గొన్నారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పోలీస్ శాఖకు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు

## ఘనంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**మిర్యాలగూడ,మే 17,( ప్రజాజ్యోతి ):** పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ), శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి,కేక్ కట్ చేసి తినిపించారు. ప్రజా సేవలో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీ సిసి మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ,మైబెల్లి,స్కైలాబ్ నాయక్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి ,నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, జిల్లా జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిమర్రి నరసింహారావు, ఆవుల బక్కారెడ్డి, ఐఎన్టీసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్,బసవయ్య,బాలు నాయక్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు ఇంజమూరి లలిత, దేశిడి శేఖర్ రెడ్డి,పొలగాని వెంకటేష్,చల్లవెంకన్న,జానిపాష ,మెరుగు శ్రీనివాస్, చాంద్ పాషా,కంచుగట్ల లింగయ్య యాదవ్, కొమ్మనాగలక్ష్మి,బొంగరాల కిరణ్,కుర్ర వెంకన్న, అబ్దుల్లా,శ్రీనివాస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవాలు



**చిట్యాల మే 17(ప్రజా జ్యోతి)** విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9 వ వార్షికోత్సవం ఈనెల 25న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలంగాణ నాలెడ్జ్ సెంటర్ రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. విశ్వకర్మ లీడర్,యంగ్ లీడర్ కేటగిరీలలో అవార్డులను ప్రధానం చేయనున్నారని అలాగే కవి విశ్వనాధుల పుష్పగిరి రచించిన గండదీపం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ముఖ్యంగా లీడర్ అవార్డులు అందుకునే నాయకులు భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తారు దీనిలో ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు దాదాపు ఇప్పటివరకు 14 రాష్ట్రాలలో 415 మంది విశ్వకర్మ ప్రతిభావంతులకు లీడర్లకు పురస్కారాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మదనాచారి అలాగే ఎంతో మంది ప్రముఖులు పాల్గొంటున్నారని అన్నారు ఈనెల 25న జరిగే విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 9వ వార్షికోత్సవానికి విశ్వబ్రాహ్మణుల అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

### ఈటూరు బొడ్రాయికి ఊరేగింపులో జలాభిషేకాలు



**నాగారం మే 17 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఈటూరు అత్యంత వైభవోపేతంగా గ్రామస్తులంతా ఏకధాటిపై గ్రామంలోడప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టాపనకు వైదికంగా బ్రహ్మశ్రీ కొండగడప హరిప్రసాద్ శర్మ పురోహితులు కాశీ లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో నాభిశిల సుబ్రమణ్య స్వామి ప్రతిష్టాపన కార్యక్రమలో గణపతి పూజ మంగళతోరణాలు పుణ్యాహ వచనం రక్షాధారణ మండప పూజలు జలాభిషేకాలు అగ్ని మదన కార్యక్రమం ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి ఇంటింటికి జలబిందులతో బొడ్రాయికి మంగళహారతులు కొబ్బరికాయలు జలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతరెడ్డిరాజగోపాల్ రెడ్డి చిల్లర చంద్రమౌళి గోడిశాల యాదగిరి కన్నెబోయిన యాదగిరి బిక్షపతి యాదగిరి వెంకన్న శ్రీనివాస్ ప్రవీణ్ నాగార్జున మహేష్ రమేష్ వెంకన్న ఆచార్యులు శేషగిరి వేణు శాస్త్రి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు నూతన సీఐ కొండల్‌రావుకు జనని సేవా సంస్థ తరపున సత్కారం

**- ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం అంబులెన్సు గమ్యానికి చేరేద్దాం అనే సందేశంతో పోస్టర్ ఆవిష్కరణ**

**- సీఐ కొండల్‌రావుకు శాలువతో సత్కరిస్తున్న జనని సేవ సభ్యులు**





**ఆలేరు, మే 17(ప్రజాజ్యోతి):** ఆలేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కొండల్ రావును జనని స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి చిరు సత్కారం నిర్వహించారు. సమాజంలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంచేందుకు, రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పాటిద్దా అంబులెన్సు సమయానికి గమ్యానికి చేరుద్దాం అనే థీమ్‌తో రూపొందించిన పోస్టర్‌ను కొండల్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ కొండల్ రావు మాట్లాడుతూ ప్రజల సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత కోసం చర్యలు చేపడతామని తెలిపారు. సంస్థ చేసిన అవగాహన కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇటువంటి చొరవలు మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మైదం భాస్కర్, అధ్యక్షుడు పేరపు ఆనంద్, కన్వీనర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపెల్లి శ్రీవేణికి నివాళులర్పించిన సీపీఎం నాయకులు



**చిట్యాల మే 17(ప్రజా జ్యోతి)** మహిళలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే ఐద్వా చిట్యాల పట్టణ మాజీ అధ్యక్షురాలు కొంపెల్లి శ్రీవేణి మరణం మహిళలకు తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ అన్నారు.చిట్యాల లో శనివారం నాడు శ్రీవేణి మృతదేహం పై ఎర్రజెండా కప్పి,పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం,మహిళల సమస్యల పరిష్కారం కోసం పని చేసే కమ్యూనిస్టు కార్యకర్తగా ఉన్నారని కొనియాడారు. అమే కుటుంబ సభ్యులను ఓదార్చి,తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు యాదయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రాచకొండ శ్యాంసుందర్, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, వివిధ ప్రజా సంఘాల, రాజకీయ పార్టీ లో నాయకులు జడల చిన్న మల్లయ్య,బోడ శ్రీను, కొంపెల్లి అశోక్,కుకుడాల గోవర్ధన్, ఏళ్ల మారయ్య, బూరుగు గోపి, విజయ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి: జానీ మియా

**- డీలర్స్ నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం**



**చిట్యాల మే 17(ప్రజా జ్యోతి)** రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు నాణ్యమైన ఎరువులు పురుగుల మందులు సరఫరా చేయాలని నకిరేకల్ డివిజన్ స్థాయి వ్యవసాయ సహాయ సంచాలకులు జానీమియా అన్నారు. శనివారం నాడు చిట్యాల పట్టణంలో రైతు వేదికలో విత్తనాల డీలర్స్ తో వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా రైతులకు నాణ్యమైనటువంటి విత్తనాలు ఎరువులు పురుగుల మందులు సరఫరా అయ్యే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు పనిచేస్తారని తెలియజేయడం జరిగింది నకిలీ విత్తనాలను అమ్మితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించడం జరిగింది. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు అవుతాయని తెలిపారు ఎమ్మార్పీ ధరలను మించి అమ్మ రాదని అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేయడమైనది. అనంతరము మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ ప్రతి డీలర్ నుండి ఎప్పటికప్పుడు విత్తనాలు పురుగుల మందుల నమూనాలు సేకరించి పరీక్షా కేంద్రముకు పంపించి నాణ్యత ఉన్నాయో లేదో పరీక్ష చేయిస్తామని నాణ్యత ప్రమాణాలు లేనిచో కోర్టు తీరుస్తామని హెచ్చరించడం జరిగింది. టీలరు డీలరు తమ షాపుకు వచ్చిన ప్రతి ఇన్పుట్ యొక్క వివరాలను వెంటనే రిజిస్టర్లు రికార్డు చేయాలని, ప్రతి కొనుగోలుపై ఖచ్చితమైన బిల్లు ఇవ్వాల్సిందిగా ఆదేశించడం జరిగింది రైతులకు నాణ్యమైన విత్తనాలు మందుల సరఫరాని వ్యవసాయ శాఖ చేయమని తెలిపారు. కానిస్టేబుల్ జలంధర్ ఆనంద్ మాట్లాడుతూ ఎక్కడైనా విత్తనాలను లూజుగా అమ్మినట్లు కనపడితే చీటింగ్ కేసు పెడతామని పోలీస్ డిపార్ట్మెంట్ కూడా నకిలీ విత్తనాలపై నిగా ఉంచి వ్యవసాయ శాఖతో కలిసి పనిచేసి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె ఇవ్వడం జరిగింది.

## కమిషనర్‌ను సస్పెండ్ చేయాలంటూ

# మున్సిపాలిటీ ఎదుట బిజెపి నిరసన

**- విధుల్లో నిర్లక్ష్యం, అవినీతిని ప్రోత్సహిస్తున్నాడంటూ ఆరోపణ**



**మిర్యాలగూడ, మే 17,( ప్రజాజ్యోతి ):** విధుల పట్ల అలసత్వం, అవినీతిని పెంపొందిస్తున్న మున్సిపల్ కమిషనర్ను సస్పెండ్ చేయాలంటూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం ఎదుట బిజెపి పార్టీ శ్రేణులు శనివారం ఆందోళనకు దిగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కమిషనర్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మున్సిపల్ కార్యాలయాన్ని పూర్తిగా అవినీతిమయం చేశాడన్నారు. శానిటేషన్, టౌన్ ప్లానింగ్,ఇంజనీరింగ్ విభాగాలలో కమిషనర్ అవినీతినిప్రోత్సహిస్తున్నాడని, అందుకే పట్టణంలో విచ్చలవిడిగా వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని ఆరోపించారు. వివిధ సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వారిపై కమిషనర్ దురుసుగా ప్రవర్తిస్తున్నాడన్నారు. అనంతరం కమిషనర్ కార్యాలయంలోకి వెళ్లిన బిజెపి నేతలు ప్రజలకు ఎందుకు అందుబాటులో ఉండటం లేదు, సమస్యలతో వచ్చిన వారిపట్ల ఎందుకు దురుసుగా ప్రవర్తిస్తున్నారని కమిషనర్ యూసుఫ్ తో వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ మతపరమైన వివక్ష కనపరచటం తగదన్నారు.వెంచర్లవద్ద లక్షల రూపాయల అవినీతికి పాల్పడినట్లు వారు ఆరోపించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, సొంత ఆదాయాన్ని పెంచుకుంటూ, ప్రజా సమస్యలను,పట్టణ సమస్యలను గాలికోదిలిన మున్సిపల్ కమిషనర్ యూసఫ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులను అక్కడికి చేరుకున్న టూ టౌన్ పోలీసులు అడ్డుకున్నారు. వారిని అక్కడి నుండి పంపించేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ సాదినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బంటు సైదులు, రేపాల పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, సజ్జల నాగిరెడ్డి, సీతారాం రెడ్డి బంటు యాదగిరి జానకి రామ్ రెడ్డి, వన్ టౌన్ టూ టౌన్ అధ్యక్షులు బంటుగిరి, పెద్ద బోయిన వెంకటరమణ, కొంగరి వెంకటరమణ,మూల రాజిరెడ్డి, బొట్టు సోములు, అభి, లక్ష్మారెడ్డి, నక్క రవి తదితరులు పాల్గొన్నారు.




# ప్రయాణ సౌకర్యాలు మెరుగుపరచాలి:రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు అఖిలపక్ష కమిటీ వినతిపత్రం అందజేత

**- ఆలేరు స్టేషన్‌కి ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఆల్టింగ్ కోరుతూ వినతి**

**- జీఎంకు వినతి పత్రం అందజేస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు**

**ఆలేరు, మే 17(ప్రజాజ్యోతి):** రైలు ప్రయాణకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ అఖిలపక్ష కమిటీ నాయకులు రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జెన్ కు వినతి పత్రం అందజేశారు శనివారం ఆలేరు పట్టణానికి విచ్చేసిన సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) అరుణ్ కుమార్ జైన్ అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్, దక్షిణ ఎక్స్‌ప్రెస్, పద్మావతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఆలేరు రైల్వే స్టేషన్‌లో హల్టింగ్ (నిలిపివేత) ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోకన్వీనర్ పసుపు నూరి వీరేశం,కో-కన్వీనర్ చెక్క వెంకటేష్, సభ్యులు ఎండి. సలీం, మొరిగాడి శేఖర్, సముద్రాల సత్యం,కటకం రవి, కుండే సంపత్, ఎం. సాంబిరెడ్డి, ఎండి. గౌస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలకు రైలు ప్రయాణ సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అఖిలపక్ష కమిటీ ఈ వినతిపత్రం సమర్పించింది.



# రేషన్ కార్డు వద్దని రాసి ఇవ్వండి..!?

- కొత్తరేషన్ కార్డులు అడగొద్దు అంటున్న తహసిల్దార్
- రేషన్ కార్డుకు దరఖాస్తు పెట్టుకోమంటున్న ప్రభుత్వం
- కొత్తకార్డులు ఇవ్వలేమంటున్న అధికారులు
- మళ్లీ పాత కార్డులలోనే పేర్లు జమ చేస్తున్న వైనం
- ఒకే కార్డులో పదిమందికి పైగా ఉన్నారు
- రేషన్ కార్డుల సంఖ్యను తగ్గించే ప్రయత్నంలో అధికారులు
- ప్రభుత్వ ద్వంద వైఖరినీ విమర్శిస్తున్న ప్రజలు




**సంస్థాన్ నారాయణపురం, మే 17, (ప్రజాజ్యోతి) :** మీకు రేషన్ కార్డు వద్దని రాసిస్తేనే మీ పాత కార్డు లో నుంచి మీ పేరును తొలగిస్తాం లేదంటే పాత కార్డు లోనే మీ పేర్లు ఉంటాయని సంస్థాన్ నారాయణపురం మండలం తహసీల్దార్ ప్రజలకు హుకుం జారీ చేస్తున్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు పెట్టుకోవాలని ఓవైపు ప్రచారం చేస్తుండగా, మీకు కొత్త కార్డులు ఇవ్వలేమని ఉన్న కార్డులలోనే మీ పేర్లు జమ చేస్తామని సంస్థాన్ నారాయణపురం మండల తాసిల్దార్ హెచ్చరిస్తుండడంతో ప్రజలు విస్తు పోతున్నారు. ఇది ప్రభుత్వ ద్వంద వైఖరికి నిదర్శనం అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం కుటుంబాల సంఖ్య కంటే రేషన్ కార్డులు ఎక్కువగా ఉన్నాయని ప్రకటించడంతో అధికారుల వైఖరిలో మార్పు వచ్చినట్టు తెలుస్తుంది. రేషన్ కార్డుల సంఖ్యను ఏదో విధంగా తగ్గించే ప్రయత్నంలోనే అధికారులు ప్రజలతో బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఒక్కో రేషన్ కార్డులో పదిమందికి పైగా పేర్లు ఉన్నాయి. పెళ్లిళ్లు వేరుపడిన వారికి కొత్త కార్డులు ఇస్తే వారి సంఖ్య తగ్గిపోతుంది. ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల సమయంలోనే కొత్త రేషన్ కార్డులకు, ఇండ్లకు, గ్యాస్ తదితర సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించింది. రేషన్ కార్డులను ఇస్తున్నట్లుగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ప్రచారం చేశారు. పలు మండలాలలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నట్లుగా ప్రజలు వాపోతున్నారు. కానీ నూతనంగా వచ్చిన సంస్థాన్ నారాయణపురం మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాత్రం కొత్త రేషన్ కార్డులు ఇప్పుడు ఇవ్వలేమని ప్రస్తుతానికి మీ పాత కార్డులలోనే మీ పేర్లు ఉంటాయని అవకాశం వచ్చినప్పుడు చూస్తామని సెలవిస్తున్నారు. తమకు పెళ్లిలై పిల్లలు పాఠశాలలకు వెళుతున్నారని, తామంతా వేరుపడి వేరు వేరు చోట్ల ఉంటున్నామని రేషన్ కార్డులు వేరేగా ఇవ్వాలని ప్రజలు కోరినా తాసిల్దార్ మాత్రం ఇవేమీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మీకు రేషన్ కార్డు కావాలని ఉంటే ముందుగా కార్డు వద్దని రాసి ఇవ్వాలని బెదిరిస్తున్నట్లుగా ప్రజలు వాపోతున్నారు. కొత్త కార్డు కావాలని మేము అడిగితే ఉన్న కార్డు వద్దని రాసి ఇవ్వాలని తహసిల్దార్ మాట్లాడుతున్నారని వాపోడం ప్రజల వంతుగా మారింది. ఇది నిత్యం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ కార్డుల కోసం తిరుగుతున్న ప్రజలతో తాసిల్దార్ మాట్లాడుతున్న ఇదంతా అధికార పార్టీ నాయకుల ముందే జరుగుతున్న వారు ఇవేమీ పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 13వేల పైచిలుకు రేషన్ కార్డులు ఉన్నట్లుగా తెలుస్తుంది. కొత్త కార్డుల కోసం అనేకమంది దరఖాస్తులు పెట్టుకున్నా వారికి కార్డులు వచ్చే అవకాశం లేదని వాపోతున్నారు. ఎప్పుడో వేరుపడి పోయిన కుటుంబాలకు సైతం కార్డులు ఇవ్వకపోవడంతో వారంతా ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలగజేసుకొని సంస్థాన్ నారాయణపురం మండలంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

### తహసిల్దార్ బెదిరిస్తున్నారు



తాము ముగ్గురం అన్నదమ్ములమని పెళ్లిలై పిల్లలు పాఠశాలలకు వెళుతున్నారని అందరము వేరు వేరుగానే జీవిస్తున్నామని సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రానికి చెందిన నర్రావుల పరమేష్ తెలిపారు. కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని దరఖాస్తు చేస్తే, రేషన్ కార్డు వద్దని రాసి ఇవ్వాలని తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి తనని బెదిరించాడని వాపోయాడు. కొత్త కార్డు కావాలని మొర్రో అంటే ఉన్నది తీసేస్తానని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాడు. ఎప్పుడో వేరుపడిన మా కుటుంబ సభ్యులందరినీ ఒకే కార్డులో మళ్ళీ చేర్చారని వాపోతున్నాడు. ఇలా అనేక కుటుంబాల వారు ఇలాంటి పరిస్థితినే వివరిస్తున్నారు. ఈ విషయమై తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరడానికి వెళ్లిన అందుబాటులో ఉండడం లేదు.

**- నర్రావుల పరమేష్**

## నకిరేకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక




**చిట్యాల మే 17(ప్రజా జ్యోతి)** టీయూడబ్ల్యూజే హెచ్( 143) అనుబంధ సంఘం తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ నకిరేకల్ నియోజకవర్గం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టియుడబ్ల్యూజే నియోజకవర్గ ఇన్చార్జి కొమ్ము యాదగిరి ప్రకటనలో తెలిపారు అధ్యక్షుడిగా కొల్లూరు శ్రీకాంత్ (మహా న్యూస్), ఉపాధ్యక్షులు మరాగొని శ్రవణ్ (ఈటీవీ),బంటు రమేష్(మహా న్యూస్),ప్రధాన కార్యదర్శి గూడపూరి లవ కుశ (ఏఎన్ఎన్ న్యూస్),కార్యదర్శులు బండారు చంద్రశేఖర్ (ప్రైమ్ 9),కందుల వెంకట్ (సుమన్ టీవీ),కోశాధికారి దోరపల్లి శంకర్ (టీ న్యూస్), సంయుక్త కార్యదర్శులు అంతటి నాగరాజు (భారత్ టుడ),కదిరి కదిరి వీరేందర్(ఎస్ టీవీ),ప్రచార కార్యదర్శులు గునుగుంట్ల లింగస్వామి(న్యూస్ లైన్),బోస్కా వెంకట్ యాకూబ్(4సైట్ న్యూస్), కార్యవర్గ సభ్యులు సిరిశెట్టి సంతోష్ (99టివి ),కోమిడాల మహేందర్ రెడ్డి (ఐ న్యూస్),కొల్లోజు వెంకటేశ్వర్లు(బిగ్ టీవీ), సల్మెద హరీష్( స్టార్ 9) గౌరవ సలహాదారుడు కందిమల్ల గోపాల్ రెడ్డి (దిశ న్యూస్) పెనుకోవడం జరిగింది అనంతరము కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్నికలకు సహకరించిన జిల్లా అధ్యక్షులు జయశంకర్,ప్రధాన కార్యదర్శి వీరస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు బుస శ్రీనివాస్,జిల్లా కార్యదర్శులు మూడ వేణు,చిరబోయిన మల్లేష్ ,పోగుల నగేష్ రామ సాయిలు,రహీం,శంకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ నకరికల్లు నియోజకవర్గం లో విలేకరుల సమస్యలపై పోరాడుతామని తెలియజేశారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా ఎండి అక్బర్




**చిట్యాల మే 17(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో శుక్రవారం నాడు సిపిఐ ఏడవ మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో చిట్యాల మండల సిపిఐ కార్యదర్శిగా ఎండి అక్బర్,సహాయ కార్యదర్శిగా జిల్లా సత్యం తోపాటు 13 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగి శ్రవణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామ శాఖ కమిటీలు వేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని అలాగే ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

## భారత జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ, పట్టణ నూతన కమిటీల ఎన్నిక



**మిర్యాలగూడ,మే 17, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం భారత జాతీయ మహిళా సమాఖ్య మహాసభ నిర్వహించారు. ఈ సభలో నియోజకవర్గ పట్టణ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షురా లుగా దాసర్ల దుర్గమ్మ, కార్యదర్శిగా ఎర్రబోతు పద్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి. శాంతి ఉపాధ్యక్షురా లుగా ఎర్ర ప్రమీల,సహాయ కార్యదర్శులుగా కోటమ్మ, కోశాధికారిగా పోలేపల్లి మమత మరో ముగ్గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. మిర్యాలగూడ పట్టణ భారత జాతీయ మహిళా సమాఖ్య కమిటీ అధ్యక్షురాలుగా మామిడి మార్తమ్మ,కార్యదర్శిగా ఎస్కే షమీం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుమ్మకొండ అంజమ్మ, ఉపాధ్యక్షురా లుగా లీల, సహాయ కార్యదర్శిగా ఎర్రమాద సులోచన, కోశాధికారి సయ్యద్ నూర్మి మరో ముగ్గురిని కార్యవర్గ సభ్యులుగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మిర్యాల గూడ నియోజకవర్గ పట్టణ భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మహిళల మీద జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు కృషి చేస్తామని వారన్నారు. అర్ధరాత్రి ఒంటరిగా మహిళ ఎప్పుడైతే ప్రయాణం చేస్తుందో అప్పుడే మహిళలకు స్వతంత్రం వచ్చినట్లని ఆనాడే గాంధీ మహాత్ముడు చెప్పినారన్నారు. దానికోసం సమాజంలో ఉన్న పురుషులందరూ మహిళలను గౌరవించుకుంటూ మహిళను ఒక శక్తిగా చూడాలని,వేరే విధంగా చూడవద్దన్నారు. సమాజంలో ఏరోజు పేపర్ తిరుగేసిన ఏదో ఒకచోట మహిళల మీద అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పట్టణ కార్యవర్గ సభ్యులు సూర్యపెల్లి పద్మ, సలికంటి సైదమ్మ, మచ్చ శైలజ, అసరాబేగం పాల్గొన్నారు.

## హనుమాన్ మాలదారులకు అన్నప్రసాద వితరణ:

ఇల్లందుల మల్లేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న హనుమాన్ మాలదారులు



**ఆలేరు, మే 17(ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని బీరప్ప సన్నిధానంలో శనివారం మల్లికార్జున ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత ఇల్లందుల మల్లేష్ గౌడ్, మొరిగాడి మల్లేష్ గౌడ్, సముద్రాల వివేక్ లు హనుమాన్ మాలదారులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని హర్షిస్తూ మాలదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం భక్తి, సమాజ సేవల పరంగా ప్రేరణగా నిలిచిందని పలువురు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు పత్తి వెంకటేష్, పంతం కృష్ణ, బండ్రు సిద్దులు, జల్లి మహేష్, బండ్రు చంద్రం, బేతి వెంకటేష్, ఏగ్గిడి ఆంజనేయులు, బండ్రు శివ, బండ్రు ఉదయ్, దుడుక మహేష్, ఆలేటి ఎలందర్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడిగా చాపల శ్రీను ఎన్నిక

**అనంతగిరి, మే 17(ప్రజా జ్యోతి)** మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది దీనిలో భాగంగా మండల అధ్యక్షునిగా చాపల శ్రీను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏటుకూరి సురేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో జరిగిన మండల పార్టీ కార్యవర్గ ఎన్నికలు పార్టీ సీనియర్ నాయకులు వయానారాయణ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పరిశీలకుడు నాతాల నాగిరెడ్డి సమక్షంలో ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు పార్టీకి సేవ చేసే అదృష్టాన్ని మరోసారి కల్పించిన రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రానున్న స్థానిక ఎన్నికలు తెలుగుదేశం పార్టీ సత్తాను చాటే విధంగా నాయకులు కార్యకర్తలతో కలసి కట్టుగా పని చేస్తామనని హామీ ఇచ్చారు



# యంసిపిఐ(యు) లో భిన్నాభిప్రాయాలు దిద్దుబాటు

**-ఐక్యత దిశగా రాజస్తాన్ సమావేశం తీర్మానం**

**-ఎం సి పి ఐ యు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 17(ప్రజాజ్యోతి):** యంసిపిఐ(యు) లో భిన్నాభిప్రాయాలు దిద్దుబాటు ఐక్యత దిశగా రాజస్తాన్ సమావేశం తీర్మానం జరిగిందని ఎం సిపిఐ యు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా పార్టీ లో నెలకొన్న భిన్నాభిప్రాయాలు చర్చలు తరువాత 2025 మే 2 వ తేదీన రాజస్థాన్ రాష్ట్రం జోద్ పూర్ లో కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్,కామ్రేడ్ కుల్దీప్ సింగ్ ల అధ్యక్షతన సమావేశం జరిగింది. పార్టీ లో తల ఎత్తున వివిధ భిన్నాభిప్రాయాల పై లోతుగా చర్చించి పార్టీ కార్యక్రమం, 2006 లో యూనిటి చండీగఢ్ మహాసభ కార్యక్రమం వెలుగు లో నిర్మాణం పై చర్చ జరిగింది. చర్చల అనంతరం భిన్నాభిప్రాయాలు ఉన్నంత మాత్రాన పార్టీలో దూరంగా దూరంగా , ఉండటం కానీ ఇతర పేర్లతో పార్టీ నిర్మాణం నకు నష్టం చేసుకోవడం,దేశం లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో వేరు, వేరు గా ఉండటం సహేతుకమైన విధానం కాదని త్వరలో జాతీయ స్థాయిలో సమావేశం నిర్వహించి ఏక నిర్మాణం నకు చర్యలు తీసుకోవాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్,కామ్రేడ్ కుల్దీప్ సింగ్, కామ్రేడ్ గోపి కిషన్, కామ్రేడ్ ప్రేమ్ సింగ్ భంగ్, కామ్రేడ్ కిరణ్ జిత్ సింగ్ షేఖాన్, కామ్రేడ్ అనుభవ్ దాస్ శాస్త్రీ, కామ్రేడ్ రాంపాల్ షైనీ,కామ్రేడ్ మహేందర్ నేహా తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

**- కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి**






**కోదాడ టౌన్, మే 17 (ప్రజా జ్యోతి):** మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సోమవారం నుండి శనివారం వరకు స్పెషల్ డ్రైవ్ చేయబడుతున్నట్లు మైనార్లు ఎవరైనా వాహనాలు ఇస్తే అటు ఓనర్లపైన ఇటు తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే జరిగే ప్రమాదా అనే అంశంపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్ బాలికలు, బాలురలకు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు.. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, ఏదైనా ప్రమాదాలు జరిగితే అందుకు వారే బాధ్యులవుతారని చెప్పారు. రహదారి భద్రతలో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యమన్నారు. తల్లిదండ్రులు 18 ఏళ్లు నిండనీ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్య నేరమన్నారు. 18 ఏళ్లు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలనీ తెలిపారు. పిల్లల పట్ల ఇష్టాలు ఉంటే వారికి వాహనాలు ఇవ్వకుండా... చదువులో మెరుగ్గా రాణించే విధంగా మోటివేషన్ చేయాలని అన్నారు. ఇప్పటికే మైనర్ల డ్రైవింగ్ పై దృష్టి సారించామని అన్నారు. భవిష్యత్లో మరింత కఠినతరం చేస్తామనీ, తల్లిదండ్రులు గమనించి పోలీసు వారికి సహకరించి మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో ఎవరూ కూడా వాహనాలు ఇవ్వద్దని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగానే ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల ఎంపిక

**-సర్వే ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసాం**

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి**

**-నిరూపిస్తే ఇందిరమ్మ కమిటీకి, గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాజీనామా చేస్త**

**-కొమ్ము ఈదారావు**

**-కావాలనే బి ఆర్ ఎస్ అసత్యప్రచారం చేస్తుంది**

**-ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్**



**మునగాల మే 17(ప్రజా జ్యోతి ):** -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతుందని, అధికారులు సర్వే చేసిన తర్వాతనే లబ్ధిదారుల ను ఎంపిక చేసామని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి తెలిపారు. గత గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల ఎంపిక సర్వేలో తప్పులతడకగా జరిగాయని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు తన సొంత మనుషులకే ఇందిరమ్మ ఇల్లుల ను ఎంపిక చేశాడని ఆరోపణను తీవ్రంగా ఖండించిన గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈధరావు. నిజమైన అర్హులకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రక్రియ జరిగినట్లు నిరూపిస్తే ఇందిరమ్మ కమిటీకి ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు ప్రజలలో మంచి స్పందన వస్తుందని దానిని తట్టుకోలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను మభ్య పెట్టేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని ,కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో ప్రవేశపెట్టిన బీసీ బందు, దళిత బంధు లాంటి పథకాలను ఎవరికి మంజూరు చేశారో తెలపాలని ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇల్లుల ఎంపిక ప్రక్రియ పార్టీలకతీతంగా జరుగుతుందని మునగాల మండల కేంద్రంలోని దళితవాడకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కూడా నలుగురికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేశామని ఆయన తెలిపారు. ప్రస్తుతం 56 ఇల్లులు మంజూరు కాగా లబ్ధిదారులను ఎంపిక చేసామని, ఇంకా 60 ఇల్లులు కావాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి నీ అడగగా సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డిలు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముందంజలో ఉన్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ పోలిశెట్టి బుచ్చి పాపయ్య మాట్లాడుతూ 5 ఎకరాల లోపు భూమి ఉండి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు ,మాజీ వైస్ ఎంపీపీ కోలిశెట్టి బుచ్చి పాపయ్య, ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనపల్లి వీరబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, చింతకాయల నాగరాజు,శెట్టి గిరి ,కొండా రామాంజి, మైసయ్య, లంజపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**-లారీలను కొనుగోలు కేంద్రాలలో వెయిటింగ్ చేపించకూడదు**

**-జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 17(ప్రజాజ్యోతి):** ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని నిర్వాహకులకి జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు సూచించారు. శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే పెన్ పహాడ్ మండలం అనాజీపురం,పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అనంతారం,మోతే మండలం రావిపహాడ్,శ్రీ ఆంజనేయ ఎం ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే భీక్యాతండా,ఆత్మకూరు (ఎస్) మండలం తుమ్మల పెన్ పహాడ్ పి ఎ సి ఎస్ కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం తూర్పాల పోసి శుభ్రపర్చిన తదుపరి కాంటా వేయాలని తెలిపారు. లోడ్ వేయటానికి సరిపోను బస్తాలు కాంటా వేయగానే లారీలను రప్పించుకోవాలనీ కాంటా వేయకముందే లారీలను పిలిపిస్తే లారీలు వెయిటింగ్ చేయాల్సి వస్తుందని తెలిపారు. రికార్డులు పరిశీలించి ఇప్పటి వరకు అనాజీపురం నుంచి 11892.64 క్వింటాలు,అనంతారం నుండి 12247.60 క్వింటాలు,రావిపహాడ్ నుండి 5900 క్వింటాల ధాన్యం,భీక్యతండా నుండి 9870 క్వింటాలు,తుమ్మల పెన్ పహాడ్ 19000 క్వింటాల ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకి తరలించటం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రంలాలో రైతులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. రాత్రి అనుకోకుండా వర్షాలు కురుస్తునందున వడ్లపై టార్పాలిన్ కప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ తహసీల్దార్ లాలు,మోతే డి టి లావణ్య,ఎ ఓ అరుణ,ఎ పి యంలు వెంకయ్య,అజయ్,ఏ ఈ ఓ ఝాన్సీ, సెంటర్ ఇంచార్జిలు ధనలక్ష్మి,లక్ష్మారెడ్డి, రామకృష్ణ,పద్మ, యమున,సంఘం సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# హాస్పటల్ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేసిన : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నేరేడుచర్ల మే 17 (ప్రజా జ్యోతి)** నేరేడుచర్ల మండల పత్తేపురం గ్రామ పంచాయతీ నందు 15 ఫైనాన్స్ నిధుల నుంచి గవర్నమెంట్ హాస్పటల్ సబ్ సెంటర్ కి 20 లక్షల రూపాయలు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చే నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి నిధులు మంజూరు చేయించారు. అట్టి హాస్పటల్ నిర్మాణ ప్రారంభోత్సవాన్ని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పత్తేపురం గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధ పంగ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పారుపల్లి సత్యనారాయణ పత్తేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రాంరెడ్డి మేకల వెంకటరెడ్డి మల్లారెడ్డి మచ్చ గోపాల్ పిల్లుట్ల వెంకటయ్య మచ్చ మహేష్ మచ్చ వెంకన్న పీహెచ్ఎల్ ప్రమీల అరవింద్ శ్రీలత కావేరి తదితరులు పాల్గొన్నారు.



# వెల్వర్తి ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని రైతుల ధర్నా





**వలిగొండ మే17(ప్రజాజ్యోతి )** మండలంలోని వెల్వర్తిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు నెల రోజులుగా నిల్వ చేసిన ధాన్యాన్ని అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోళ్లు సాగడం లేదని శనివారం స్థానిక మెయిన్ రోడ్డుపై రైతులు ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భముగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వచేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో లారీల కొరత, హమాలీల కొరత సాకు చూపించి కొనుగోళ్లు ఆలస్యం చేస్తున్నారని, అకాల వర్షం వల్ల ధాన్యం తడిసి ముద్ద అవుతుందని, మళ్లీ ఆరబెట్టడం వలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు కోరారు. ధర్నా చేస్తున్న రైతుల వద్దకు స్థానిక ఎస్సై వచ్చి అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా కొనుగోళ్లు వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటామని రైతులను సముదాయించి ధర్నా విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో కల్యాారి చంద్రయ్య, కల్యాారి శ్రీను, బాలస్వామి, రోమన్, పాముల చంద్రయ్య, బోడిగ జోగయ్య, బత్తేపు శ్రీను, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన ఇక్కట్లు తప్పవు : సిఐ రామకృష్ణారెడ్డి



**మునగాల మే 17 (ప్రజా జ్యోతి):-** మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం 3 మండలాలకు సంబంధించిన మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తులు మరియు వారి తల్లిదండ్రులు అందరికీ మునగాల సీఐ ఆఫీసులో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్, సి-బుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నపడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని విమర్శించే హక్కు కూసుకుంట్లకు లేదు

## - ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



**చౌటుప్పల్ మే 17 ( ప్రజా జ్యోతి )** పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని విమర్శించే హక్కు మాజీ ఎమ్మెల్యే కోసుకుట్ల ప్రభాకర్ రెడ్డికి లేదని ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. శనివారం చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ పార్టీ నాయకులు కంపెనీ లలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాడని, డబ్బు సంపాదించేందుకునేందుకు కాదన్నారు. రాజగోపాల్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వేలకోట్ల నిధులతో మునుగోడు నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు అందరికీ ఉంటుందని కానీ నోటికి వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర్వి నరసింహ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, గౌస్ ఖాన్, ఒక్క శ్రీనాథ్,రాచకొండ భార్గవ్, కొయ్యడ సైదులు గౌడ్, మలిగే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాల గోడ పత్రిక ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

**భువనగిరి,మే 17 (ప్రజాజ్యోతి)** జిల్లా లోని మైనారిటీ గురుకుల పాఠశాల,గోడ పత్రిక ఆవిష్కరణ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మూడు మైనారిటీ గురుకుల,పాఠశాల మరియు కళాశాల లో ప్రవేశాలకు సంబంధించి గోడ పత్రిక ను రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి,ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఆలేరు (బాలికలు) భువనగిరి (బాలురు) చౌటుప్పల్ (బాలురు) లో ముస్లిం,విద్యార్థులకు 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశాలు జరుగుతున్నాయి అని మూడు సంస్థల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని కాబట్టి ముస్లిం విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, ఆర్.సి.ఓగంద్ర శ్రీకాంత్,వివిధ జిల్లా సంక్షేమ అధికారులు నాగిరెడ్డి,శ్యాంసుందర్ మరియు మాజీద్ తదితరులు పాల్గొన్నారు.



# గౌస్కొండ వాసికి "కీర్తిరత్న" పురస్కారం



**భూదాన్ పోచంపల్లి, మే 17 (ప్రజాజ్యోతి)** మండలంలోని గౌస్కొండ గ్రామానికి చెందిన డా.పాండాల మహేశ్వర్ కు కీర్తి రత్న పురస్కారం వరించింది. శ్రీ గౌతమేశ్వర సాహితికళా సంస్థ మంథని పెద్దపల్లి జిల్లా సారథ్యంలో ఐదవ వార్షికోత్సవం సంబరాలలో భాగంగా మహేశ్వర్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా గౌతమేశ్వర సాహితి సంస్థ అధ్యక్షుడు దూడపాక శ్రీధర్ పాల్గొన్న కవులకు మెమెంటో శాలువాతో స్వర్ణ కంకణం తొడగ బడుతుంది. ప్రముఖ సాహితీవేత్తలచే ఘనంగా సన్మానిస్తరు. అనంతరం డా.పాండాల మహేశ్వర్ ఈ అవార్డు రావడం నాకు మరింత బాధ్యత పెంచిందని నన్ను ఇంతగా ఆదరిస్తున్న సాహిత్య సంస్థలకు మిత్రులకు సాహితీవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే వార్త స్థానిక నేతాజీ యువజన సమాఖ్య అద్యక్షులు శ్రీధర్ రెడ్డి కార్యదర్శి జేజేల మల్లేశం సాంస్కృతిక కార్యదర్శి మన్నె శ్రీనివాస్ రెడ్డి వెంకన్న శ్రీనువాసు అశోక్ నరసింహ చెక్క శ్రీను మాజీ సర్పంచ్ లావణ్యాదేవేందర్ రెడ్డి యంపీటీసి సభ్యులు వార్డు సభ్యులు ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# వారంలోగా పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి. ఆర్డీవో కృష్ణ రెడ్డి



**రాజాపేట మే 17 (ప్రజా జ్యోతి)** వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వారంలోగా రైతుల నుండి పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం రాజాపేట మండలం బొందుగుల, రేనికుంట, బేగంపేట గ్రామాల పరిధిలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. బొందుగుల, రేణిగుంట గ్రామాలలో ధాన్యం రాశులు ఎక్కువగా ఉన్న విషయాన్ని ఆయన గమనించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తరలింపు విషయంలో జాప్యం ఉండకూడదు అన్నారు. పారుపల్లి గ్రామ సమీపంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ పిల్లల్ని మంచిగా చదివించాలని, పనులకు పంపకూడదని తెలిపారు. ఉపాధి కూలీ పనులు జరుగుతున్న తీరను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆర్డిఓ వెంట తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత, వ్యవసాయ అధికారిని పద్మజ, ఆర్ఐ రమేష్, పిఎసిఎస్ సీఈవో సిల్వేరు చంద్రశేఖర్ గౌడ్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# మోటార్స్, ఇండ్లు చోరికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## - ఎస్ఐ చలికంటి నరేష్



**గరిడేపల్లి,మే 17(ప్రజా జ్యోతి):** వ్యవసాయ మోటార్స్,ఇండ్లు చోరికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో రైతులకు,ప్రజలకు ఎస్ఐ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో మోటార్లు ఇతర విలువైన సామాగ్రి దొంగతనానికి గురవుతుందనందున,వ్యవసాయ బావుల వద్ద మోటార్స్ వదలకుండా ఇంటికి తీసుకువెళ్ళి భద్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు ప్రయాణాలకు వెళ్లితే ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని,ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ముందుగా తగు చర్యలు తీసుకోవటం వల్ల గ్రామంలో శాంతి భద్రతలు కాపాడుకోవచ్చని,పోలీసులు ప్రజలు సహకారంతో సమర్థవంతంగా పనిచేయగలుగుతారని అన్నారు.

# మొదటి రోజు ఘనంగా బంగారు మైసమ్మ తల్లి జాతర

**- ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**





**దామరచర్ల, మే 17,( ప్రజాజ్యోతి ):** మండలంలోని కల్లేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధిగాంచిన బంగారు మైసమ్మ తల్లి దేవాలయం శనివారం మొదటి రోజు అంగరంగ వైభవంగా మొదలైంది. గిరిజన సాంప్రదాయం ప్రకారం, ఆగమ శాస్త్ర నిబంధన ప్రకారం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారి వంశానికి చెందిన పూజారులు వేకువజామునే ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను కల్లేపల్లి గ్రామం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీకే రాజశేఖర్ రాజులు హాజరయ్యారు. జాతర నిర్వాహకులు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం జరిగే బోనాల కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలిరానున్నారు. భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న పల్లె కిషోర్




**నిడమానూరు, మే17(ప్రజాజ్యోతి):** మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన పల్లె కిషోర్ కుమార్ అంబేద్కర్ జాతీయ అవార్డు కు ఎంపికైయ్యారు. శుక్రవారం అంబేద్కర్ జాతీయ అవార్డు ను న్యూఢిల్లో అందుకున్నారు. ప్రతీ ఏడాది ఢిల్లీలోని లోక కళామంచి ఆడిటోరియంలో నిర్వహించే చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగనున్న కార్యక్రమం లో దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రతిభ కలిగిన సేవా కార్యక్రమాలు చేపడుతున్న వ్యక్తులను గుర్తించి వారిని ఆయా రంగంలో ప్రోత్సహించే విధంగా అవార్డులను అందజేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి గత 15 ఏళ్లుగా సంగీత కళాకారుడిగా తెలుగు నాటక రంగ పద్యాలు తెలుగు సాహిత్య రచయితగా తబలిస్టుగా సేవలందిస్తున్న పల్లె కిషోర్ ను వారు గుర్తించి జాతీయ అవార్డుకు ఎంపిక చేసి అంబేద్కర్ జాతీయ అవార్డును జిఎస్టి చీఫ్ కమిషనర్ రహిమాన్ ఆర్గనైజింగ్ సభ్యులు చిన్నారావు చేతుల మీదగా ఆయన అవార్డును అందుకున్నాడు. ఇప్పటికే జాతీయ స్థాయిలో అనేక అవార్డులు రివార్డులు అందుకొని సామాజిక సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నాడు ఇటీవల ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ ప్యాలెస్ లో ఎక్కడ ఎంపీ చేతుల మీదగా ఎన్నో అవార్డులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నిస్వార్థంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి జాతీయ అవార్డులకు ఎంపిక చేయడం ఆనందంగా ఉందని హర్షం చేశారు. కాగా పల్లె కిషోర్ కుమార్ అర్మడ్ రిజర్వ్ లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తమ గ్రామ వాసికి జాతీయ స్థాయి లో అంబేద్కర్ అవార్డు రావడం ఎంతో హర్షించ దగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు

# హెల్త్ కేర్ హెూమియోపతి ఇంటర్నేషనల్ హాస్పిటల్ ప్రారంభం

**- గుండె వైద్య నిపుణులు అలుక ప్రేమ్ కుమార్ గౌడ్**

**- ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 17(ప్రజాజ్యోతి):** హెల్త్ కేర్ హెూమియోపతి ఇంటర్నేషనల్ హాస్పిటల్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయటం అభినందనీయమని ప్రముఖ గుండె వైద్య నిపుణులు అలుక ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ రమేష్ సైకిల్ స్టోర్ పక్కన నూతనంగా డాక్టర్ పొడి శెట్టి ప్రణీత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ హెూమియోపతి ఇంటర్నేషనల్ ఆసుపత్రిని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా హెూమియోపతి వైద్యులు పొడిశెట్టి ప్రణీత్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 80% పైగా ప్రాచుర్యం పొందిన వైద్య పద్ధతి హెూమియోపతి అని ప్రజలు దీనిని ఎంతో ఆదరిస్తున్నారని తెలిపారు. తమ వద్ద డయాబెటిస్, థైరాయిడ్, పిసిఒడి, కీళ్ల నొప్పులు, గ్యాస్ట్రిక్, లివర్ సమస్యలు, మెడకు నడుము నొప్పులు, ఫైల్స్, ఫిస్టులా, కిడ్నీ సమస్యలు, మైగ్రేన్ తలనొప్పి, చర్మవ్యాధుల సమస్యలు, శ్వాస సమస్యలకు వైద్య విధానం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా అందరికీ సురక్షితమైన శాశ్వత ఉపశమనం లభించేలా సమగ్ర వైద్య విధానం తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందేలా హెూమియోపతి వైద్యం సాధ్యవంవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ్మూర్తి, అల్లాడి సత్యనారాయణ, మండవ నిరంజన్, యామా ప్రభాకర్, పొడిశెట్టి శ్రీనివాస్, పొడిశెట్టి శ్రీధర్, పొడిశెట్టి పృధ్వి, గుణగంటి వెంకటేశ్వర్లు, సండు అంజయ్య, మాజీ కౌన్సిలర్లు, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, బైరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస ప్రజా సమస్యలపై లేదు

**-మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**చౌటుప్పల్ మే 17 ( ప్రజా జ్యోతి )** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి పై ఉన్న ధ్యాస ప్రజా సమస్యలపై లేదే అని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. శనివారం చౌటుప్పల్ లోని వ్యవసాయ మార్కెట్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను పరిశీలించి చిన్న కొండూరు రోడ్డు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే అనుచరులు కంపెనీలలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం పైరవీలు చేస్తున్నారన్నారు. ఉప ఎన్నికల సమయంలో వచ్చిన వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విఫలమయ్యారన్నారు. అసంపూర్ణంగా నిర్మించిన సర్వీస్ రోడ్డు, అండర్ గ్రౌడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపాక టిడిపి గ్రామ శాఖ ఎన్నిక

**సంస్థాన్ నారాయణపురం, మే 17, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామ శాఖ తెలుగుదేశం అధ్యక్షునిగా బల్లేపల్లి భగవంతయ్య ఎన్నికయ్యారు. శనివారం గ్రామ శాఖ సమావేశం నిర్వహి ఎన్నికలు చేపట్టారు. ఉపాధ్యక్షులుగా అనుముల చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి గా బొడ్డుపల్లి అంజయ్య, కార్యనిర్వాహక కార్యదర్శిగా సామల వెంకటేశం, సభ్యులు గోలి వెంకటేశం తునగల హనుమంతరావు, పానుగంటి నరసింహారావు, అప్పిడి మల్లారెడ్డి, కోశాధికారిగా దేవరపల్లి జనార్దన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర పరిశీలకుడు రాపోలు నరసింహ, నియోజకవర్గం ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య, మండల అధ్యక్షుడు అప్పారావు సుబ్బారావు, మండల కమిటీ సభ్యులు శ్రీపతి రామ్ రెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కుందారపు యాదయ్య, నాయకులు ఈధుల ముత్యాలు, వై శ్రీనివాస్, జి రామలింగం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

